తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
1 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

## శేరిలింగంపల్లి నియోజకవర్గం

# అభివృద్దే అంతిమ లక్ష్యం



**శేరిలింగంపల్లి, జులై 31 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ఆ అభివృద్ధికే తలమానికంగా నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది అభివృద్ధి పదంవైపు నడిపించడమే తన ముందున్న ప్రధాన ఆశయమని తెలంగాణ రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన వరద నీటి కాలువ నిర్మాణం పనులకు సంబంధించి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు సాగడానికి 1.50 కోట్ల రూపాయల నిధులతో వరద నీటి కాలువ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని, వరద నీటి కాల్వ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేసి వర్షాకాలంలో వరదనీటి ముంపు సమస్య తలెత్తకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలో వర్షపునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేలా కోటిన్నర నిధులతో చేపట్టనున్న వరద నీటి కాల్వ పనులతో విప్లవాత్మక అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్నపాటి వర్షానికి వరద నీరు కాలనీలను ముంచెత్తడం జరుగుతుందని, తద్వారా ఎంతోమంది నిరుపేదలు, అభాగ్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నందున సదరు సమస్యలకు శాశ్వత ముగింపు పలకాలన్న గొప్ప సంకల్పంతో వరద నీటి కాలువ నిర్మాణపు పనులను చేపడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి నాణ్యతాయుతమైన నిర్మాణాన్ని నెలకొల్పుతుండడంవల్ల వర్షపునీటి పారుదలకు చక్కటి అవకాశం లభించినట్టు అయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేయించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అగ్రగామిగా అభివృద్ధి పరచడానికి నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. అడిగిన వెంటనే శేరిలింగంపల్లి అభివృద్ధికి భారీగా నిధులను కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి ప్రజల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శేరిలింగంపల్లిలో వరద నీరు నిలవకుండా వర్షం నీటిని నియంత్రించే పనులకు కోట్ల అంచనా వ్యయంతో పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి విభాగం మేనేజర్ సునీత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

**రాజేంద్రనగర్,జులై31(జనం సాక్షి):** క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదం చేస్తాయని నార్సింగి పురపాలక సంఘం కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారంనార్సింగి పురపాలక సంఘంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం వట్టినాగులపల్లిలోని అర్బన్ క్రికెట్ ప్లే గ్రౌండ్ లో కమిషనర్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. నార్సింగ్ పురపాలక సంఘంలోని అన్ని విభాగాల సిబ్బందులు క్రికెట్ టోర్నమెంట్ 4 టీంలుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. చివరి పోటీలో మేనేజర్ నాగేంద్రబాబు, డీఈ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జుట్టు గెలుపొందింది. గెలుపొందిన విన్నర్ టీంకు కమిషనర్ ట్రోఫీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలకు దాతగా

# డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబు

**దోమ, జూలై 31 (జనం సాక్షి) :** ఐనాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన కోసం డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబు 10 హెడ్‌ఫోన్స్‌ను దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ హెడ్‌ఫోన్స్ గ్రామంలోని బడుగు బలహీన



వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి వెంకట్, ఉపాధ్యాయులు ఈ హెడ్‌ఫోన్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించి కంప్యూటర్ ఆధారిత బోధనను అమలు చేయాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అలాగే మధ్యాహ్న భోజన విధానంలో మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు విమేగ్య, బాబుచంద్, ఏఏపిసి చైర్పర్సన్ దస్తమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, ముజీబ్, ఫరాహత్ బేగం, విద్యార్థులు తదితరులు పాల్గొని దాత అనిల్ బాబును సన్మానించారు.



## ఆటో డ్రైవర్ పట్ల మానవత్వం చాటిన కులక్చర్ల వాసి వడ్డే శివప్రకాష్

**పరిగి, జులై 31 (జనం సాక్షి) :** హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న కులక్చర్ల గ్రామ వాసి వడ్డే శివప్రకాష్, సాటి ఆటో డ్రైవర్ల పట్ల మానవత్వం చాటుతున్నారు. ఈ నెల 26న మైండ్ స్పేస్ వద్ద ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఆటో డ్రైవర్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఆటోలో విగతజీవిగా కనిపించిన ఈ సంఘటన తోటి డ్రైవర్లను కలచివేసింది. వడ్డే శివప్రకాష్, వెంకట్ డ్రైవర్‌లు వెంటనే స్పందించి, తమ 'మేలుకో ఆటో డ్రైవర్ అన్న' టీమ్‌తో చర్చించారు. ప్రతి ఒక్కరి నుంచి చిన్న మొత్తంలో డబ్బు సేకరించి, మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నందున, వారి భవిష్యత్తు కోసం 22,350 రూపాయలు సమకూర్చి, ఈ మొత్తాన్ని వారి పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేయాలని సూచించారు. ఈ విషాద సంఘటన మధ్యలో శివప్రకాష్, వెంకట్‌లు చూపిన మానవత్వం స్థానికులను కదిలించింది. కార్యక్రమంలో ఆర్. యాదగిరి, వెంకటేష్, జైపాల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి ద్వారా మహిళలను సాధికారపరచడం

**చంపాపేట్ జులై 31 (జనం సాక్షి) :**

2001లో స్థాపితమైన చైతన్య మహిళా మండలి (సీఎంఎం), లాభాపేక్ష రహిత సంస్థగా, పేదరికం, దోపిడీ, సామాజిక అసమానతలతో పోరాడుతున్న మహిళలు, పిల్లల జీవితాలను మారుస్తోంది. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తూ, రక్షణ, పునరావాసం, సాధికారతపై దృష్టి సారిస్తోంది.




ఒరాకిల్ సీఎస్ఆర్ మద్దతుతో, 2023-24 నుండి సీఎంఎం తక్కువ ఆదాయ మహిళలకు గార్మెంట్ డ్రాఫ్టింగ్, కుట్టుపని శిక్షణను అందిస్తోంది. 2023-25లో 990 మంది శిక్షణ పూర్తిచేసి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించారు. 2025-26లో 450 మందికి శిక్షణ లక్ష్యం.జూలై 31, 2025న, 180 మంది మహిళలు నాలుగు నెలల శిక్షణ పూర్తిచేసి గ్రాడ్యుయేట్ అయ్యారు. వారు డ్రాఫ్టింగ్, కుట్టుపనితో పాటు మార్కెట్ లింకేజ్, నాణ్యత నియంత్రణ, ఆర్థిక అక్షరాస్యత నేర్చుకున్నారు. ప్రతి శిక్షణార్థికి కుట్టు యంత్రం బహుమతిగా ఇవ్వబడింది, స్వయం ఉపాధిని ప్రారంభించేందుకు వీలు కల్పించింది. సీఎంఎం వ్యవస్థాపక డైరెక్టర్ జయ సింగ్ థామస్ మాట్లాడుతూ, "ఒరాకిల్ మద్దతుతో ఈ శిక్షణ మహిళలను సాధికారత చేస్తూ, పేదరిక రహిత సమాజానికి దోహదపడుతోంది," అన్నారు. ఒక గ్రాడ్యుయేట్ ఇలా అన్నారు: "విద్యార్హతలు ఉన్నా ఉద్యోగం రాలేదు. ఈ శిక్షణ నాకు ఆత్మవిశ్వాసం, స్వావలంబన, స్థిరమైన ఆదాయం ఇచ్చింది." సీఎంఎం, ఒరాకిల్ సంయుక్త కృషి మహిళలకు గౌరవం, స్వాతంత్ర్యం, దీర్ఘకాలిక సాధికారతను అందిస్తూ జీవితాలను మారుస్తోంది.

# బీసీ రిజర్వేషన్లపై రాజకీయ డ్రామా

- అధికారంలో ఉన్నప్పుడు బీసీ రిజర్వేషన్లు తగ్గించిన బిఆర్ఎస్
- అసెంబ్లీలో ఒక మాట కేంద్రంలో మరో మాట బిజెపి పార్టీ ద్వంత వైఖరి
- సర్వే డేటాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పబ్లిక్ డొమైన్లో పెట్టట్లేదు
- బీసీ రిజర్వేషన్లు సామాజిక న్యాయం కోసమా రాజకీయ లబ్ధి కోసమా
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూరు జులై 31(జనంసాక్షి):** బీసీల రిజర్వేషన్ల విషయంలో ప్రతి పార్టీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించు కుంటున్నాయి. బీసీ రిజర్వేషన్లు సామాజిక న్యాయం కోసమా రాజకీయ పార్టీల లబ్ధి కోసమా అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు రాష్ట్ర శాసనసభ మండలిలో ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు గవర్నర్ ఆమోదం కోసం ఎదురు చూస్తుంది ఈ ప్రక్రియలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ డ్రామాను నడిపిస్తున్నాయి అని అన్నారు. తెలంగాణలో 56శాతం బీసీ జనాభా ఉంది ప్రస్తుతం విద్యా ఉద్యోగాల్లో 29శాతం స్థానిక సంస్థలు 21 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమల్లో ఉంది. బిఆర్ఎస్ పాలనలో బీసీ రిజర్వేషన్లను పెంచడానికి తగిన చర్యలు తీసుకుకపోవడం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ విమర్శిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుండడం విడ్డూరం ఉంది అని రాజకుమార్ అన్నారు.అదేవిధంగా బిజెపి పార్టీ రాష్ట్ర శాసన సభలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చినప్పటికీ కేంద్రంలో దీనిని తొమ్మిదవ షెడ్యూల్డ్ లో చేర్చడానికి ఆసక్తి చూపడం లేదని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఆ రోపిస్తున్నాయి తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు అమలవుతే ముస్లిమ్స్ లాభపడ తారని బిజెపి ఆరోపించడం వారి ద్వంత వేకరికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీ రిజర్వేషన్ బిల్లుని శాసనసభలో ఆమోదింప జేసింది అయితే ఈ సర్వే డేటాను ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం పబ్లిక్ డొమైన్‌లో ఉంచలేదని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఆరోపిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నాయి.

స్వార్థ రాజకీయాలని పక్కనబెట్టి సమానత్వం సామాజిక న్యాయం కోసం బీసీ రిజర్వేషన్లు బిల్లును అమలు కొరకై చిత్తశుద్ధితో అన్ని రాజకీయ పార్టీలు పనిచేయాలని కందుకూరి రాజ్‌కుమార్ కోరారు.

# “ఆటో కార్మికులకు”అండగా ఉంటా

- బోడుప్పల్ ఆటో స్టాండ్ సమస్యను పరిష్కరించిన వజ్రేష్ యాదవ్
- ఉప్పల్ డిపో వద్ద స్థలం ఏర్పాటు చేయాలని పీర్జాదిగూడ కమిషనర్‌కు ఆదేశం
- వజ్రేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన బోడుప్పల్ ఆటో యూనియన్



**బోడుప్పల్ జులై 31 (జనంసాక్షి):** శ్రీ మల్లికార్జున ఆటో యూనియన్ బోడుప్పల్ సభ్యులు గత కొంతకాలంగా ఆటో స్టాండ్ స్థలం లేక బోడుప్పల్ కమాన్ పరిసర ప్రాంతాల్లో గల కాళీ ప్రదేశాల్లో ఆటోలు నిలవడంతో ఒకవైపు పోలీసులు, మరోవైపు ట్రాఫిక్ పోలీసులు ఆటోలను పెట్టనివ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉప్పల్ డిపో వద్దగల ఆటో స్టాండ్ ను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉప్పల్ బస్ డిపో వద్ద గల స్థలంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రివేశ్వరరావును ఆదేశించారు.నెలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని,అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తూ కార్మికులందరికీ అండగా ఉంటానని వజ్రేష్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నత్తి మైసయ్య, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, బిజెపి నాయకులు జెనిగే వెంకటేష్ యాదవ్,మల్లికార్జున ఆటో యూనియన్ సభ్యులు చిర్ర కుమార్,ఈశ్వర్ గౌడ్ శీను నాయక్, శివ గౌడ్, మల్లేశం, మహంకాళి, యాదగిరి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఎర బోను వలలో చిక్కిన చిరుత



**రాజేంద్రనగర్,జులై31(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా నగరు శివారు ప్రాంతాలలో సంచరిస్తున్న చిరుత బుధవారం రాత్రి అటవీ అధికారులు వేసిన బోను వలలో చిక్కింది. దీంతో గత కొన్ని రోజులుగా భయాందోళనకు గురైన రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి రంగారెడ్డి జిల్లా నగర శివారు పరిధిలోని మొయినాబాద్ అజీజ్ నగర్, ఆ తర్వాత మంచిరేవుల పోలీసు గ్రే హౌండ్స్ లో కనిపించి, ఆ తర్వాత ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులోని ట్రెక్ పార్కులో చేరింది. ఆ తర్వాత రాందేవ్ గూడా మిలిటరీ ఏరియా జిల్లా రోడ్డు దాటుతూ మూసి వైపు వెళ్ళింది. దీంతో అంతకుముందే పకడ్బందీగా చిరుతను బంధించే క్రమంలో అటవీ అధికారులు 8 ట్రాప్ కెమెరాలు, 4 మేకలకు ఎర వేయడంతో మొయినాబాద్ ఎకోటిక్ పార్కులో బుధవారం రాత్రి చిరుత చిక్కిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఇక ఈ చిరుతను నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు




**నిజాంపేట్ జులై 31( జనంసాక్షి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుంచి వర్ధన్నపేట్ వరకు గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షులు అధ్యక్షతన బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , మైనారిటీ నాయకులు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

## యువకుడి ఆత్మహత్య



**ఉప్పల్ జూలై 31 (జనంసాక్షి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ విఫలం యువకుడు చక్రపాణి (27) ఆత్మహత్య చేసుకున్నాడు. 2018లో ఓ మైనర్ యువతితో పరిచయం మొదలైంది. పలు సార్లు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినా సంబంధం కొనసాగింది. ఐన 2025లో ఆమెపై బలా త్కార కేసులో జైలుకు వెళ్లిన అతను 15 రోజులు క్రితం బయటకు వచ్చాడు.అమ్మాయి పెళ్లి నిషేధించడంతో మనస్తా పంతో లేఖ ఉరేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తు న్నారు.

## హైడ్రా కమిషనర్‌ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే




**ఉప్పల్ జూలై 31 (జనంసాక్షి):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా, నాచారం , డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు,పటేల్ కుంట, అలాగే రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువుల్లో సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించారు. ఈ విషయం పైన సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.త్వరలోనే వచ్చి అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్ కాలేరు నవీన్, ఇంద్రయ్యా, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో మహంకాళి బోనాల జాతర పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**ఉప్పల్ జూలై 31 (జనంసాక్షి):** ఉప్పల్ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మహంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉప్పల్ ప్రాంత ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా హైదరాబాదులో జరుపుకునే బోనాలు ఇతర దేశాలలో కూడా జరుపుకుంటున్నారు.అని బోనాలు ఎంతో శాస్త్రీయమైనవని మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు.



**ఉప్పల్ జూలై 31 (జనంసాక్షి):** మన దేశ సేవలో కెప్టెన్ వీర రాజారెడ్డి చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ హబ్సిగూడ ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమ్‌చంద్, తులసి దాస్, మైథిలి శరణ్ గుప్త లకు నివాళులు



**హయత్ నగర్, జులై 31 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ శాఖ ఆధ్వర్యంలో ప్రేమ్‌చంద్, తులసి దాస్, మైథిలి శరణ్ గుప్తల జయంతి ని హిందీ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ చతుర్వేది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ సాహిత్యానికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఇందిరా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శారద, యాదగిరి రెడ్డి, చరిత్ర విభాగం డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు, వాణిజ్య విభాగం రమాదేవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఓటమి విజయానికి సోపానం

• సేవ్ ఎర్త్ మిషన్‌కు అధ్యక్షుడు సందీప్ చౌదరి



**ఖైరతాబాద్, జూలై 31 (జనంసాక్షి) :** ఓటమి విజయానికి సోపానం అని ప్రముఖ భారతీయ వాతావరణ పోరాట యోధుడు, ఆవిష్కర్త, సేవ్ ఎర్త్ మిషన్‌కు భారతదేశ అధ్యక్షుడు సందీప్ చౌదరి సందీప్ చౌదరి అన్నారు. ఎలోన్ మస్క్ సహ–స్థాపించిన పేపాల్ ద్వారా నష్టపోయి ఆర్థికంగా చితికి పోయిన సమయంలో గూగుల్ తనను తిరిగి పైకి లేపిందని సందీప్ గుర్తు చేసుకున్నాడు. ఇటీవల కేవలం ఒక గంటలో 5 లక్షలకు పైగా చెట్లను నాటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'ది బిగ్గెస్ట్ కేస్ స్టడీ ఆన్ ఎర్త్'తో యువతను ప్రేరేపిస్తు న్నట్లు తెలిపారు. ఎలోన్ మస్క్ అంగారక గ్రహాన్ని చేరుకోవాలని కలలు కంటున్నాడని, కానీ తాను భూమిని సరిచే యాలని కలలు కంటున్నానని తెలిపారు. గూగుల్ తనకు రెండవ జీవి తాన్ని ఇచ్చిందని, ఇప్పుడు తాను భూమికి రెండవ అవకాశం ఇవ్వాల నుకుంటున్నానని సందీప్ చెప్పారు.

## రాజీవ్ స్వగృహ కేటాయింపులో అవకతవకలు

• సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఆందోళన



**హయత్ నగర్, జులై 31 (జనంసాక్షి):** నాగోల్ లోని రాజీవ్ స్వగృహ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, అసలైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో లబ్ధిదారులు ఆందోళన చేశారు. ఆన్లైన్లో ఎవరికి వచ్చింది ఎప్పటికప్పుడు తెలియజేస్తామని చెప్పి ఎలాంటి విషయాలు తెలియకుండా అనేక నెంబర్లను బ్లాక్ చేసి వీరి పేర్లు రాకుండా వారు అనుకున్న వాళ్ళకి కేటాయించారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వారు కేటాయించిన లిస్టును వెంటనే విడుదల చేయాలని, దీనిలో జరిగిన అవకతవకలను విచారణ జరిపి అసలైన లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. బుధవారం డ్రా తీసిన దానిని ఆన్లైన్ చూపిస్తామని చెప్పి, చూపించకుండానే అనేక పర్యాయములు నిలుపుదల చేసి వారికి అనుగుణంగా కేటాయించుకున్నారని సిపిఎం వారితో అక్కడికి వచ్చిన ఆందోళనకారులు చెప్పారు. అనేక సందర్భాలలో ఆన్లైన్ చూపించకుండానే వారు ఇష్టం వచ్చిన పద్ధతిలో కేటాయించారని ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు తెలియజేశారు. విషయంలో జరిగిన అవకతవకలను పరిశీలించి అసలైన లబ్ధిదారులకు వచ్చే విధంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ కోరింది. రాజీవ్ స్వగృహలో జరిగిన అవకతవకలను వెలికి తీసి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని, తక్షణమే కేటాయించిన వారి లిస్ట్ ని ఆన్లైన్లో పెట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

# ఫార్మాసిటీ భూ సర్వే ను అడ్డుకున్న రైతులు

• ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వానికి భూములు ఇచ్చేది లేదు



**యాచారం, జులై 31 (జనంసాక్షి):** ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి భూములు ఇచ్చేది ఫార్మా రైతులు. గురువారం రోజున.ఫార్మాసిటీ భూ సేకరణ సర్వే కోసం మేడిపల్లికి పోలీస్ అధికారులు రావడంతో అధికారులకు రైతులకు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని సర్వే కోసం వచ్చిన ఆర్డిఓ అనంతరెడ్డిని ఏసీపి కేవీపీ రాజును పోలీస్ బలగాలను రైతులు అడ్డుకొని ఆందోళన చేశారు. అధికారులకు రైతులకు జరిగిన వాగ్వాదం అనంతరం సర్వే కోసం వచ్చిన ఆర్‌డిఓ అనంతరెడ్డికి వినతి అందజేశారు. కోర్టు స్టేలో ఉన్న భూముల వద్దకు వచ్చి ఏ సర్వే చేయబోమని ఆర్డిఓ హామీ ఇచ్చారు. భూములు ఇవ్వని రైతులు అధికారుల్ని తమ పొలాల్లోకి రానిచ్చేది లేదంటూ తెగేసి చెప్పారు. అనంతరం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్ ఇతర రైతులు మాట్లాడారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఏ భూములను కూడా సేకరించవద్దని కోర్టుస్టే ఇచ్చిందని స్టే ఆర్డర్ ఇంకను వర్తిస్తుందని అన్నారు. గ్రామంలో అసైన్మెంట్ భూములు, పట్టా భూములని సర్వేచేసి, ఫెన్సింగ్ వేసి, ప్రైవేటు సంస్థల కోసం భూమిని కేటాయించడానికే వచ్చారన్నారు. భూమిని స్వాధీనం చేసుకోవద్దని కొట్టు ఆర్డర్ ఉన్న గత ఏప్రిల్ లో ఇదే తరహాలో భూములకు కంచ వేస్తుంటే కంచవేయడం కోర్టు ధిక్కరణ అని చెప్పిన పట్టించుకోకుండా ఫెన్సింగ్ వేశారని అన్నారు. స్టే ఆర్డర్‌ను దిక్కరించారని పైనున్న కోర్టును ఆశ్రయించడంతో కూడా ఇచ్చారని గుర్తు చేశారు. మరలా ఇప్పుడు కోర్టు ఆదేశాలని ధిక్కరిస్తూ, భూముల్లో ప్లాట్స్ చేసేందుకు వచ్చారనీ ఇది చట్ట వ్యతిరేకమన్నారు. కోర్టు నుంచి స్టే ఉండగా అధికారులు భూమి ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. ఇదే స్టే ఆర్డర్‌తో 2021లో మేడిపల్లిలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పనులు చేస్తుండగా, అప్పటి కాంగ్రెస్ నాయకులు స్వయానా మేడి పల్లి గ్రా మస్తులతో కలిసి వెళ్లి కోర్టు ఆర్డర్ కాపీ చూపించి పనులు నిలిపి వేయించారని అన్నారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇట్లా చట్ట వ్యతిరేకంగా కోర్టు ధిక్కరణ చేస్తూ పనులు జరుగుతున్నా కాంగ్రెస్ నాయకులూ ఎవరూ పట్టిం చుకోవటం లేదన్నారు.

## తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కూల్చివేతలు



**నిజాంపేట్ జులై 31(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండలండి పోచంపల్లి పరిధిలోని సాయిపూజ కాలనీ సర్వే నెంబర్ 120లో హనుమాన్ దేవాలయం వెనుక ఇటీవల అక్రమంగా నిర్మించిన రూము నిర్మాణాలపై దుండిగల్ మండల ఆర్ఐ రవికుమార్ నేతృత్వంలో గురువారం కుర్చీ వేతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ రవికుమార్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 120 బస్తీలలో అక్కడక్కడ ప్రభుత్వ స్థలాలలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, అట్టి నిర్మాణాలపై విచారణ చేయడంతో పట్టా సైతం లేకుండా గతంలో అక్రమమని తెలిసి కూల్చివేతలు చేపట్టడం జరిగిన రూములనే మళ్లీ షిదా విధంగా నిర్మాణాలు చేశారని, పూర్తిగా నిర్ధారించి చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాలను అడ్డు పెట్టుకొని అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అధికారుల కనుసన్నల్లోనే కబ్జాల నిర్మాణాలు:** అక్రమ నిర్మాణాలని తెలిసి కబ్జాదా రులు మరల మరల నిర్మాణాలు చేపట్టడంపై, అలాగే రెవెన్యూ అధికారులు సిబ్బంది తూతూ మంత్రంగా కేవలం కొద్దిపాటి కాంపౌండ్, గేటు కూల్చివేయడం పై అధికారుల తీరుపైస్థానికులు విస్మయం చెందుతున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ డిపోలలో పనిచేసి ఇబ్రహీంపట్నం డిపోలో తమ సర్వీస్ ని ముగించుకొన ఉద్యోగ విరమణ చేస్తున్న ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్, ఈదులకంటి జంగయ్య గౌడ్ లను ఘనంగా సన్మానించిన టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగస్తులు ఉద్యోగాన్ని తమ దైవ కార్యంగా భావిస్తూ ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తూ ఆరోగ్యపరంగా ఎన్ని సమస్యలు ఎదురవుతున్న నిరంతరం కష్టపడేవారు అని ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ కార్మికులకు బాసటగా నిలిచారని వారికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించి ధైర్యాన్నిచ్చిన కార్మిక యూనియన్ లీడర్ గా ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తన సర్వీస్ లో ఉన్నన్ని రోజులు డిపో అధ్యక్షులుగా కొనసాగడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

• తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి

**శామీర్ పేట్ (జనంసాక్షి):** దేవరయాంజాల్ లోని పీసరి పుష్పమ్మ 12,28, 429 రూపాయల ఇంటి పన్ను చెల్లించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి తూంకుంట పురపాలక సంఘ పరిధిలోనీ ప్రజలు సకాలములో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడగలరని, ట్రేడ్ లైసెన్సులు ఫీజు వెంటనే చెల్లించి పెనాల్టీ నుండి మినహాయింపు పొందగలరని పురపాలక సంఘ ప్రజలను కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వార్డు ఆఫీసర్లను లేదా పురపాలక సంఘ కార్యాలయంలో నేరుగా రెవెన్యూ విభాగం వారిని సంప్రదించగలరని కోరారు.పన్నులు వసూలు చేస్తున్న ఆర్ఓ అర్షద్ అహ్మద్, వార్డు ఆఫీసర్ మహేందర్, బిల్ కలెక్టర్ రామ్ రెడ్డిలను మున్సిపల్ కమిషనర్ అభినందించారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సొంతింటి కల సహకారం

• గ్రామ అధ్యక్షుడు కోట్రికె అశోక్



**కొడంగల్ జూలై 31(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు సొంతింటి కల సహకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొట్రికె అశోక్ అన్నారు.కొడంగల్ మండలం కస్తూరి పల్లి గ్రామంలో లబ్ధిదారులైన చంద్రమ్మ కు ఇందిరమ్మ నూతన నిర్మాణం కోసం ఇంటి స్థలం దగ్గర ముగ్గు వేసి భూమి పూజ చేయడం జరిగింది. లబ్ధిదారులైన చంద్రమ్మ మాట్లాడుతూ పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందు కుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, గ్రామ అధ్యక్షుడు కోట్రిక అశోక్‌కు ,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్‌కి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దోమ తాహసిల్దార్‌ను శాలువాతో సన్మానించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ జులై 31 (జనంసాక్షి):** గురువారం దోమ మండల కార్యాల యంలో తహసిల్దార్ గోవిందమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలోలక్ష్మణ్,లింగయ్య,దోమ శ్రీనివాస్, పాల్గొన్నారు.

### చేవెళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల

# ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌కు ఘనస్వాగతం

**చేవెళ్ల, జూలై 31 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా పరిగి వెళ్తున్న సందర్భంగా గురువారం చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రంగా రెడ్డి జిల్లా ఇంఛార్జి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ఛీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డిలకు గురువారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రాల్లో చేవెళ్ల కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీంభరత్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో మాజీ ధివంగత ప్రధాని ఇందిరా గాంధీ, దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహలకు మీనాక్షి నటరాజన్ నమస్కారిస్తూ పూలమాలలు నాయకులతో వేయించారు. చేవెళ్ల ఇంచార్జీ పామెన భీంభరత్ ఆద్వర్యంలో చేవెళ్లలో క్రైయిన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ గజమాలను మీనాక్షి నటరాజన్‌కు స్వాగతం పలికారు. జోరు వర్షంలో డిజే చప్పుల్లు, డప్పులు, టపాసుల భారీ శబ్దంతో చేవెళ్ల పట్టణ కేంద్రంలో మారుమోగింది. కొంత దూరం పాదయాత్ర బృందం నాయకులు చేవెళ్లలో ప్రచార రథంపై ఎక్కి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. దీంతో పార్టీ నాయకులు ఘనంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్, జైజై కాంగ్రెస్ అంటు కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అనతరం వికారాబాద్ జిల్లా పరిగికి బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మెన్ శివాసేనా రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యానారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చి రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి చాన్పాషా, మండల కార్యదర్శి ఖదీర్, నాయకులు భార్గవ్ రామ్, బండారి శ్రీకాంత్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి, రవి, శ్రీనివాస్, చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్ తదిరత మండలాల నాయకులు, కార్యర్తలు ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా చేవెళ్లలో సీఐలు భూ పాల్డీధర్, వెంకటేశంల ఆద్వర్యంలో భారీగా పోలీస్లు బందోబస్తు నిర్వహించారు.



### ఇంటి స్థలం విరాళంగా ఇచ్చిన

## రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు

- చింపుల సత్యనారాయణ రెడ్డి



**చేవెళ్ల, జూలై 31 (జనంసాక్షి):** రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి ఇంటి స్థలాన్ని విరాళంగా అందజేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డు కార్మికురాలు తూర్పాటి అండాలకు 60 గజాల స్థలం విరాళంగా రిజిస్ట్రేషన్ చేసి డాక్యుమెం టును సత్యనారాయణ రెడ్డి అందజేశారు. మున్సిపల్ కార్మికురాలు అండాలుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో స్థలం లేకపోవడంతో ఆమెకు ఇంటి స్థలాన్ని ఉచితంగా పొల్యూషన్ బోర్డు సభ్యుడు ఇచ్చేందుకు ముందుకు వచ్చాడు. ఈ మేరకు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశం సమక్షంలో కార్మికురాలు అండాలకు పట్టా కాగితాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవుని ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో సిసి కెమెరా పనితీరును పరిశీలించిన రాచకొండ సిపి

**ఉప్పల్ జూలై 31 (జనంసాక్షి):** ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ జి.సుధీర్ బాబు, ఐపీఎస్ ఉప్పల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాల నిర్వహణను స్వయం గా పరిశీలించి, వాటి పనితీరు పట్ల అధికారులకు అవసం౯మైన సూచనలు చేశారు.బోనాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష చేసి, బోనాల ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



## జనంసాక్షి కథనానికి స్పందన

- రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన అధికారులు
- ఎట్టకేలకు కొందుర్గు లాలపేట రోడ్డుకు మోక్షం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**కొందుర్గు జూలై 31 (జనంసాక్షి) :** కొందుర్గు నుండి లాలపేట్ వెళ్లే మార్గంలో గల సిసి రోడ్డుకి మధ్యలో గుంతలుగా ఏర్పడి భారత్ పిట్రోలియం పంప్ నుండి ఉమ్మెంత్యాల లాల పేట వేళ్ళ వాహనదారులు అనేకమంది ప్రమాదాలకు గురవు తున్నారు. గత పాలకుల నిర్లక్షనికి అధికారులు కాంట్రాక్టర్ల చేతివాటం అనే శీర్షికతో జనంసాక్షి దినపత్రిక వరుసగా అనేక కథనాలను ప్రచురించింది. స్పందించిన స్థానిక షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ రోడ్డు సమస్యను వెంటనె పరిష్కరించాలని అధికారులను ప్రజా ప్రతినిధులను ఆదేశించి నట్లు తెలిపారు. ఏది ఏమై నా గ్రామ సమస్యలు అనునిత్యం ప్రచురిస్తే సమస్యలు పరిష్కరి ంచడానికి కృషి చేస్తున్న జనంసాక్షి పత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



అధికారుల కాంట్రాక్టర్ల చేతి వాటం?

సీసీ రోడ్ నాణ్యత లోపం.. మూడేళ్లకే పగుళ్లు

## బొంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణి

- ఉప తాహసిల్దార్ నర్సింలు,ఎంపీడీఓ గ్యామా



**దోమ జులై 31 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణి చేస్తున్న ఉప తాహసిల్దార్ నర్సిములు ,ఎంపీడీఓ గ్యామా పంచాయితీ కార్యదర్శి మీనా, రేషన్ డీలర్ నరేందర్. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా వెంటనే అర్హులైన ప్రతి నిరుపేద వాళ్లకు రేషన్ కార్డు ఇస్తుందని రేషన్ కార్డు తో పాటు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీపెద్దలు, యువకులు, గ్రామస్తులులబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడిగా గండీడ్ నర్సింలు గౌడ్ నియమాకం



**బొంరాస్ పేట,జూలై 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన గండిడ్ నర్సింలు గౌడ్ నియామకమయ్యారు.ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి గౌడ్,రాములు ఉన్నారు. ఘన సన్మానం రాష్ట్ర ఉపాధి హామీకౌన్సిల్ సభ్యుడిగా నియామకమైన గండిడ్ నర్సింలు గౌడ్‌ను గురువారం ఆయన నివాసంలో ఉపాధి హామీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అక్రమ కేసుపై న్యాయం గెలిచింది

- కాంగ్రెస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసును కొట్టేసిన కోడంగల్ కోర్ట్



**కొడంగల్, జులై 31 (జనంసాక్షి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2021 సంవత్సరంలో కొడంగల్ నియోజకవర్గంలో కంది రైతుల వారి ఖాతాల నుండి దొంగతనంగా కందుల డబ్బులు కాజేసిన అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ధర్నా చేస్తే పోలీస్లు కాంగ్రెస్ నాయకులపై పెట్టినా అక్రమ కేసును గురువారం కొడంగల్ కోర్టు కొట్టి వేయడం జరిగింది. ఈ కేసులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు యూసుఫ్, ప్రశాంత్, కృష్ణంరాజు, ఆనంద్ రెడ్డి, బోడి వెంకట్ రెడ్డి,రెడ్డి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రాములు గౌడ్, సత్యపాల్ జయకృష్ణ, శంకర్ నాయక్, హనుమంతు ఉన్నారు.

## జనహిత పాదయాత్రలో ఘనంగా సన్మానం



**రాజేంద్రనగర్,జులై31(జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ జనహిత పాదయాత్ర పేరుతో "ప్రజల వద్దకు కాంగ్రెస్" సంక్షేమాన్ని తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం పరిగి నుంచి మొదలైన పాదయాత్రలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంన్చార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అప్పా జంక్షన్ వద్ద వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ ,బండ్లగూడ మేయర్ ప్రేమ గౌడ్ , నర్సింగ్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ విజయ్‌బాబు, పాపిరెడ్డి , ఎ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, కాలేదు, నాగేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మాజీ సర్పంచ్‌లు హరికృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్, నాయకులు ఎంపీటీసీ పాల్గొన్నారు.